# ప్రగతిపథమా? పతనమార్గమా?

**మాదిరెడ్డి సులోచన**

త్రి మరురోజు చెప్పే పాఠము తయారు చేస్తూ కూర్చున్నాను. ...డావిడిగా వచ్చింది పద్మ. ఆమె నా విద్యా...ని. ఆమె చంకలో ఆమె మూడేళ్ళ కూతురు చంద్రిమ వుంది.

"రా పద్మా. ఏమిటి విశేష..."

"ఏంలేదు ...డమ్! చం...ను మీ పాదాల దగ్గర పడేస్తాను. ఎవరయినా పెంచుకుంటామంటే ఇచ్చే...ండి. మీ అబ్బాయి పెద్దవాడయిపోయా... మీకు అమ్మాయిలంటే ఇష్టం. పెం...కోనయినా పెంచుకోండి. వస్తాను" వచ్చిన...త వేగంగా వెళ్ళిపోయింది పద్మ. నేను తే...కుని బయటికి వచ్చేసరికి ఆమె ఎక్కిన ...టో రిక్షా చాలా దూరం వెళ్ళిపోయింది. చంద్రిమ దిక్కు, దిక్కున చూస్తూ ఏడు...ంది.

"ఊర్కోమ్మా.... ఊర్కో..." ఓదార్చబోయాను. ఏడ్పు మరింత యెక్కువ చేసింది. ఏంచేయాలో తోచలే... బిస్కెట్లు తెచ్చి యిచ్చాను.

"వాకొద్దు. అమ్మ కావాలి ..." బావురుమంది.

పద్మమీద విపరీతమైన కో... వచ్చింది. ఏంచేయాలి? ఒకవేళ ఆత్మహ... చేసుకోవాలని వెళ్ళలేదు కదా? నా కా...లో వణుకు ప్రారంభమయింది. పద్మ ...ళ్ళ నాన్న బొద్దవగర్‌లో ఇల్లుకట్టి, గృ...ప్రవేశానికి పిలిచారు. అప్పుడు వెళ్ళా... మనగ్గా గుర్తుంది యిల్లు.

"రామ్మా! అమ్మ దగ్గర వెడదాం" అన్నాను.

చంద్రిమ ఆశగా వచ్చింది. అమ్మాయిని యెత్తుకుని బయటికివచ్చి ...టికి తాళం పెట్టాను. రిక్షాలో యెక్కాక రిక్షా నడిచి వస్తే నా ఆలోచనలు వెనక...పోయాయి.

ఒకసారి నేను, మావా సినిమాకు వెళ్ళాము.

"నమస్తే మేడమ్!"

"నమస్తే...." తలెత్తాను. అందమైన అమ్మాయి నిల్చుంది. ఎక్క...ో చూచినట్టు అనిపించింది.

"ఇంటర్ ఫస్టియర్‌లో చదువుతున్న పద్మనండి."

"ఓ!...." పలకరింపుగా న...్వాను.

"ఇతను మాబావ భాస్కర్ ...కాబోయే" ....మధ్యలో మాట ఆపేసి...ది. సిగ్గుతో తలవంచుకుంది. అతను నమస్కరించాడు.

"కంగ్రాచ్యులేషన్స్!" అన్నాను. ఆ తరువాత పద్మ చొరవగా రావటం, తనకు అర్థం కానివి అడిగి తెలుసుకోవటం మొదలు పెట్టింది. ఒక విద్యార్థినిలా కాక ఒక స్నేహితురాలిలా మసలినా మేడమ్ అంటూ పిలిచేది. బావ, తనూ యెక్కడెక్కడ తిరిగేది, ఏంబాసలు చేసుకునేది చెప్పేది. పద్మలో ఓ చిత్రమైన గుణం కనిపెట్టాను. ఆడంబరాలంటే విపరీతమైన మోజు.

"మేడమ్! మీరు, సారు సంపాదిస్తారు కదా. ఇంత కాపీనం దేనికండీ? ఓ వంట మనిషిని పెట్టుకుని, సుబ్బరంగా నాల్గు రకాలు వండించుకుని తినక...."

"పద్మా! కూర, సాంబారు, పెరుగన్నం యిలాగే దొరికితే చాలమ్మా చచ్చేవరకు" అనేదాన్ని.

"ఏమిటండీ అరవ బ్రాహ్మల్లా ఆ తెల్ల జాకెట్టు మీరూను. హాయిగా చెప్పుల దగ్గర నుండి చెవిపోగులవరకు మాచింగ్ వేసు కోక—" అంటుంటే నవ్వి ఊర్కునేదాన్ని. అప్పుడప్పుడు మావారు ఆమె మాటలు యిష్టంలేనట్టు చీదరించుకునేవారు.

"ఏమిటా నోటిరంకు యెంతమాట వస్తే అంత అనేస్తుంది!" అని. ఆ అమ్మాయి తన ప్రేమ కలాపాలు చెప్పినప్పుడు.

ఓ శుభోదయాన పద్మ ఒక అందమైన యువకుడితో వచ్చింది. ఇద్దరి మెడలో దండలున్నాయి కాబట్టి, వివాహం చేసుకున్నారనిపించింది. మరి భాస్కర్ ఏమయినట్టు?

"ఆశ్చర్యపోతున్నారా మేడమ్!" నవ్వింది పద్మ.

"సుధాకర్! నువ్వు కూర్చో నేను మేడమ్‌తో ప్రయివేటుగా మాట్లాడాలి" అన్నది. ఇద్దరం లోపలికి వెళ్ళాం.

"మేడమ్! భాస్కర్ తండ్రి వ్యాపారం దెబ్బతిన్నది. గుమస్తాగా వుద్యోగం చేస్తున్న వాడిని చేసుకుని ఏం సుఖపడతాను? అందుకే వర్ణాంతరమైన సుధాకర్‌ను చేసుకున్నాను. అతను హరిజనుడు. రిజర్వేషన్లలో తప్పక మంచి వుద్యోగమే వస్తుంది. ఎం.ఏ. పాసయ్యాడు. అందుకే అతడిని చేసుకున్నాను" అన్నది. నేను క్షణం దిమ్మెరపోయాను. అభిమానము, ఆప్యాయతతో వివాహం చేసుకుంటానంటే, పరవాలేదు కాని, పదవికోసం, డబ్బుకోసం జరిగే

వివాహాలు విజయవంతమవుతాయా?

"మేడమ్! మేం యింకా చాలా చో( )స వెళ్ళాలి."

"విష్ యూ ఆల్ ద బెస్ట్—" అన్నా( ) ఇద్దరికి కాఫీ యిచ్చి పంపేశాను.

బి.ఏ. ఫస్టియర్‌లో చంద్రిమ పుట్ట( ) పద్మ చదువు మానేసింది. సుధాకర్ సో( ) వెల్‌ఫేర్ డిపార్ట్‌మెంటులో చిన్న వుద( ) గిగా చేరాడు. అప్పటినుండి పద్మలో ఓ( ) మైన నిరుత్సాహం ప్రవేశించింది.

"వెధవ అయిదువందలు దేనికి సరి( ) తాయి మేడమ్!" అనేది విసుగ్గా.

"ప్రారంభములో అంతే పద్మా. సరిపె( ) కోవాలి" అనేదాన్ని.

"ఏం సరిపెట్టుకుంటాను? తమ యిష్టాని( ) వ్యతిరేకంగా జరిగిన వివాహమని, అమ్మా( ) నాన్నలు కూడా ఒక్క చీర కొనలేదు, న( ) చేయించలేదు."

"చీరలు నగలే జీవితంకాదు పద్మా?"

"కష్టాలు, కన్నీళ్ళా!" విసుగ్గా అడిగింది ఆ అమ్మాయి నిరాశ యెలా పోగొట్టాలో తెలిసేదికాదు. బి.ఏ. ప్రయివేటుగా పూ( ) చేసి తనను ఏదయినా వుద్యోగంలో చే( ) మన్నాను. చదువుకోవటానికి నా దగ్గరక( ) వచ్చేది.

"హరిజనులు యెక్కువ చదవకపోయినా మంచి వుద్యోగం వస్తుందంటారు కదా...."

"అదంతా ప్రచారంకోసం ప్రభుత్వం వేసే స్టంటు" అన్నాను.

ఓ పది పన్నెండు రోజులుగా అన్య మనస్కంగా కనిపించింది. నా పనులలో వుండి నేను అడగలేదు. మా అబ్బాయి స్కూల్ ఫైనల్ పరీక్ష పాసయ్యాడు వాడిని కాలేజిలో చేర్పించటం, వగైరాలు పూర్తి చేశాము. పద్మ విషయము మరిచేపోయాము. ఈనాడు యిలా సంభవించింది.

"ఇదే బౌద్ధనగరమమ్మా...." రిక్షా అతను అన్నాడు.

"అదిగో ఆ మూడో సందులో పోనివ్వు" అన్నాను. అతను రిక్షా తీసుకువెళ్ళి పద్మ వాళ్ళ యింటిముందు ఆపాడు.

"ఆ....మీరా?" పద్మ వాళ్ళమ్మ నూతిలో వెయ్యబోయిన చేదతీసి నూతిమీద పెట్టి వచ్చింది.

"చందు మీ ఇంటికెలా వచ్చింది?" ఆశ్చర్యంగా అడిగింది.

ఇద్దరము ముందు గదిలోకి వెళ్ళాము. ఆమె సోఫాను పమిటతో దుమ్ము దులిపింది.

"కూర్చోండి" అన్నది. కూర్చుని, విషయాలు చెప్పాను. చంద్రిమ వెళ్ళి అమ్మమ్మ వడిలో కూర్చుంది.

"ఎంతకు తెగించింది! నారాత రాళ్ళ పాలయింది" ఆమె సోకం తీసింది.

"ఆమె భర్త నడుగుదామా? నాకు వాళ్ళిల్లు తెలియదు."

"అతను బుద్ధిమంతుడమ్మా. కులంతో గుణాన్ని కలుపటం అనవసరం. ఇదిలేదు, అదిలేదు అంటూ అతని ప్రాణాన్నితోడింది. ఈమధ్య ఆ ఇంటి ప్రక్కనో త్రాష్టుడు చేరాడు. వాడికి అమెరికాలో వ్యాపార ముందట, రెండు కార్లున్నాయట. వాడితో తిరుగుతూ, అమెరికా వెడతానని సుధాకర్‌కు విడాకులిస్తానని పట్టు పట్టింది."

"తను ప్రేమించి పెళ్ళి చేసుకుందిగా."

"ఆమాటే మేము అడిగాము. అంత కంటే ధనవంతుడు తటస్తపడితే యెలా? అన్నాము. మామాట ఏనాడు విన్నదిగనక?" అని కంట తడిపెట్టుకుంది. భాస్కర్ విషయాలు క్లుప్తంగా చెప్పింది.

"పుట్టగానే యెవరూ ధనరాసులు నెత్తిన పోసుకురారు. భాస్కర్‌కు దీన్నిద్దామను కొన్నా కాదంది. మేం చదువుకు సహాయము చేశామన్న అభిమానముతో- మా రెండో అమ్మాయి లక్ష్మిని చేసుకున్నాడు. హాయిగా వున్నారు. ఇప్పుడు పెద్ద వుద్యోగం అయింది. ఈ యెండమావుల వెంట పరుగెడితే యెలా?" ఆమె ఏడుస్తుంది. నిజంగా జాలివేసింది. ప్రగతి, విప్లవం అంటే నిర్వచనాలే తప్పుగా యిచ్చారేమో. అయిదారు వందల విద్యార్థినులున్న కాలేజిలో రోజుకో రకం వార్త వింటుంటాం.

"ఒకమ్మాయి లైంగిక స్వేచ్ఛను కోరి నల్గురి కుర్రాళ్ళతో తిరిగింది. చివరికి మొదటి వాడు చంపేశాడు."

"మరో అమ్మాయి నడి బజార్లో మగ( )డిని అవమానించిందట. నల్గురు మొగ( )ల్లలు ఆ అమ్మాయిని అవమానించి కక్ష ( )ర్చుకున్నారు."

మచ్చుకు రెండు చెప్పాను. రక రకాల ( )న స్తత్వాలు. ఎందుకిలా జరుగుతుంది? ( )తికంగా దిగజారటం ఓ గొప్ప పనా, ( )గతా!

పద్మది మరో రకం కేసు, ఏంచేద్దాం!

పద్మ తండ్రి వచ్చాడు. అతని ముఖం జేవురించింది విషయము వింటూనే.

"చండాలం పిల్ల! నా కడుపున చెడబుట్టింది. పట్టుకొచ్చి నరికి పోగులు బెడతాను" అంటూ చిందులు త్రొక్కాడు.

"మొదట యెక్కడున్నదో కనుక్కుంటే మాట్లాడొచ్చు" అన్నాను.

"మీరు పనులు వదులుకుని ఇక్కడెందుకుంటారమ్మా? నేను మీ ఇంటికే తీసుకు వస్తాను." అని నాతో అంటూనే అతను పాపం కాఫీ అయినా తీసుకోకుండా బయలు దేరాడు.

అతను వెళ్ళాక, పద్మ వాళ్ళమ్మకు ధైర్యం చెప్పి, చంద్రిమను వదిలి వచ్చేశాను. ఆ రోజంతా చూచాను యెవరూ రాలేదు. మర్నాడు నాల్గుగంటలకు టీ త్రాగుతున్నాను. అప్పుడు, పద్మా, తండ్రీ వచ్చారు.

"మీరు ఎడ్యుకేటెడ్. ఎంతో అంతో వ్రాసే అలవాటున్నవారు కూడా సంకుచితంగా ఆలోచిస్తే యెలా?" వస్తూనే గంయిమంది.

"నేను ఏం సంకుచితంగా మాట్లాడానో చెబుతావా కాస్త?" కోపంగా అడిగాను.

"విదేశాలలో యెంత స్వేచ్ఛో ఆలోచించండి. పాడుదేశం పాడు మనుషులు ఛీ.... ఛీ...."

"నీకే పాడుబుద్ధి పుట్టిందే...." తండ్రి చెయ్యి లేపాడు. నేను ఆపాను. ఎన్నో రకాలుగా నచ్చ చెప్పాను.

"చూడు పద్మా! ఈ స్వేచ్ఛ కోరేవారు. విధిగా సంతాన నిరోధకం అవలంబిస్తారు. అమెరికాలో నానాటికి జనాభా తగ్గిపోతుంది. అలాగే నువ్వు చెయ్యాల్సింది, ఇప్పుడా పసిదాని బ్రతుకేం కావాలి?" ఆఖరు అస్త్రం ప్రయోగించాను.

"ఏం అవుతుంది. బ్రతుకుతుంది. నా ఆర్థికస్థితి బాగుపడగానే తీసుకువెళ్ళి హాస్టల్లో చేర్పిస్తాను" అన్నది దృఢంగా.

"మరి చట్టరీత్యా నువ్వు సుధాకర్ దగ్గర విడాకులు తీసుకోవాలి" అన్నాను ఆఖరి అస్త్రం నిష్ఫలం కావటంతో.

"ఇదిగో, నేను యెటుపోయి, ఏం చేసినా అభ్యంతరంలేదని వ్రాసిచ్చాడు సుధాకర్...." లాయర్ సమక్షంలో వ్రాసిచ్చిన కాగితం చూపింది.

"నీ కూతుర్నేం చేసుకుంటావో మా నెత్తిన ఎందుకీ తద్దినం!" కోపంగా అరిచాడు.

"సరే....వస్తాను మేడమ్. మంచివారని. ఉన్నతులని వచ్చి వదిలాను. మీరింత సంకుచితులని ....బై ...." బిడ్డను వదలిననాడు వేగంగా వెళ్ళిపోయింది.

సుకో.
తండ్రి
రెంతో
బిడ్డను
యదు
నంత

నా మనసంతా చేదు మింగినట్టుంది. అనవసరంగా మాటలు పడితే యెవరి స్థితి అయినా అంతేనేమో. నా దేం పోయిందిఅనుకున్నాను.

మూడు రోజులకు ఓ స్నేహితురాల్ని సాగనంపుదామని స్టేషన్‌కు వెళ్ళాను. సుధాకర్

"నాకేం తెలియదు. ఒకందుకు మంచిదే అయింది. రోజూ ఆమె తిడుగుళ్ళు భరించలేక నాలో నేను కృంగిపోయేవాడిని" అన్నాడు రోషంగా.

నాకు మాటలు రాలేదు. అలాగే చూస్తూ వుండిపోయాను. ఎవరో పిలువటంతో అతను వెళ్ళిపోయాడు.


ఇంటికి వచ్చాను. దాదాపు రెండు నెలలు గడిచాయి. పద్మ విషయము పూర్తిగా మరిచిపోయాను. ఆరోజు పోలీసు ఇన్

లెండి...."

"మీరు కొందరిని యింటర్వ్యూ చెయ్యండి. నిజం బయటికి వస్తుంది" అన్నారాయన.

"అలాగే" అన్నాను. ఒంటరిగా వెళ్ళాలంటే కాస్త యిబ్బందిగా అనిపించి. ఓ ప్రజల రచయిత్రిగా లేబిల్ వేసుకున్న విదను తోడు రమ్మన్నాను.

"ఛీ....ఛీ....వాళ్ళ గురించి ఊహించి రాయగలం గాని ఇంటర్వ్యూ చేస్తే మర్యాద



పెట్టె, బెడ్డింగుతో నిల్చున్నాడు. నన్ను చూచి ముఖం తిప్పుతున్నాడు.

"ఊరెడుతున్నావా సుధాకర్?" నేనే అడిగాను.

"ఏం చదివిపోతున్నాననుకున్నా[...] మీ ప్రియమైన స్టూడెంట్ చేసిన [...]నకార్యం తెల్పిందిగా! ప్రేమించడం నేర[...] పెళ్ళి చేసుకోవటం నేరమా? నాకేదో హోదా వస్తుందనుకున్నదానికి బాధ్యుడిని నేనా?" చీదరింపుగా చూచాడు.

"స్త్రీకి సమాన హక్కు కావా[...]ప్ప కాని అది దుర్వినియోగం చెయ్యమని [...]ప్పలేదు. సారీ సుధాకర్...."

"వద్దండీ. అందరూ సానుభూ[...]తి చూపుతుంటే భరించలేక వెళ్ళిపోతున్నా[...]...."

"చంద్రిమ...." మాట ఆపి [...]తనివంక చూచాను.

స్పెక్టర్, మావారి స్నేహితుడు వచ్చారు. ఆ మాట, ఈ మాట మాట్లాడాక బ్రోతల్ కేసెస్ గురించిచర్చ వచ్చింది. అతను ఓ మాటన్నాడు.

"మీ రచయిత్రుల కెంతసేపు మగాడు మోసంచేసి, స్త్రీని వ్యభిచార గృహాలకు పంపుతున్నాడని వ్రాసెయ్యటమే తెలుసు. కొందరు మాత్రమే అలాంటివారు...."

"మిగిలినవారు!...." కాస్త పదునుగా అడిగాను.

"తిన్నదరక్క.. తీరి కూర్చుని ఏదో సంపాదించాలని వచ్చినవారే" అన్నాడు.

"మీరు అలా అనకపోతే ఇంకేమంటారు

ఉంటుందా? భలేవారు గనక!"

మళ్ళీ ఇలాంటి చర్చలు చెయ్యొద్దన్నంత గట్టిగా చెప్పింది, నిట్టూర్చి. రెండవ రోజు ఇన్‌స్పెక్టర్ గారు చెప్పిన హోటల్‌కు వెళ్ళాను, అతను యెదురు వచ్చాడు.

"రండి, రండి ఈరోజు గులాబి మాత్రమే వచ్చిందట ...." వాళ్ళంతా బ్రోతల్ కేసుక్రింద అరెస్ట్ అయినవారు వచ్చిన అమ్మాయిని చూచి తల తిరిగిపోయింది.

"పద్మా!" నా హృదయం చీల్చుకొని వచ్చిందా పిలుపు.

"యస్ మేడమ్" తన కలవరం కప్పిపుచ్చుతూ ముందుకు వచ్చింది.

"ఇదా.... ఇదా .... నువ్వు కోరిన ఆడంబరం!"

"ఆ ఈడియట్....ఒట్టి లోఫర్! బిజినెస్‌లేదు పట్టిలేదు. వాడి అల్లుడి వ్యాపారం.

చూడటానికి వెడుతూ, పెళ్ళాం పోయింద నన్ను తీసుకు వెళ్ళాలని చూచాడు....."

"పద్మా .... పద్మా...." నోటమాట రాలేదు నాకు.

"నాకు తెలుసు మేడమ్! వాడు మోస చేస్తే ఇంటికెందుకు రాలేదని అంటారు వచ్చేం చేయాలి? కాకుల్లా పొడిచేకుతు సమాజం...."

"పద్మా! అవు నీ పుస్తకంలోని డైల గులు! సమాజం, సంఘము అంటూ బాధ్యతారహితంగా మాట్లాడకు. నీ ఆశలకు సమాజం ఏ విధంగానూ బాధ్యత వహించ దని గుర్తించుకో. అతని అల్లుడు అంటు న్నావు. అతని వయసెంతో తెలిసే డబ్బు కోసం నువ్వు ప్రేమ నటిస్తే, అతను అబద్ధం ఆడటంలో తప్పేముంది?"

"నేనిక్కడే ఉండి ఈ కుళ్ళిపోయిన సమాజం మీద పగతీర్చుకుంటాను." అన్నది ఆవేశంగా.

"కుళ్ళిపోయింది సమాజం కాదు. నీ భావము. స్వర్గానికి నిచ్చెనలు వేస్తూ సమాజం పై రాళ్లు రువ్వితే స్వార్థపరులు హర్షిస్తా రేమో కాని, సమాజంలో నేను ఒక భాగమే అనుకునే నాలాంటి వాళ్ళు అంగీకరించరు."

కోపంగా లేచాను. అక్కడా ఇన్‌స్పెక్టరు న్నాడని కూడా మరిచిపోయాను. బయటికి వస్తుంటే యెవరో పెద్దలన్న మాటలు చెవుల్లో గింగురుమన్నాయి.

"చీకటి. చీకటి అని అరిచేవాడు కాదు సమాజం శ్రేయస్సు కోరేవాడు, తన శక్తితో, యుక్తితో ఆ చీకట్లో చిరుదీపం పెట్టేవాడు."

నిజమే, పద్మ సమాజాన్ని ఏవగించు కుంటే, నేను పద్మను ఏవగించుకున్నాను. పద్మకంటే నేను యెదిగాను! వెంటనే వెను తిరిగి వెళ్ళాను పద్మదగ్గరకు.

"పద్మా! వద్దు పద్మా, నీ అందము యవ్వ నము మహా అయితే అయిదారేళ్ళుంటాయి. అప్పుడు కుళ్ళేది సంఘం కాదు నువ్వు. ఇంటికి వెడదాం పద."

ఓ గంటసేపు నేను, ఇన్‌స్పెక్టరుగారు రకరకాలుగా నచ్చచెప్పాము. ఆయన చూచిన కేసులెన్నో వివరించాక పద్మ కాస్త కదలిపోయింది.

"మావాళ్ళు రానివ్వరు, మీరు ఆశ్రయ మిస్తారా?"

"తప్పకుండా పద్మా. మొదట నువ్వు స్వర్గం అనుకునే ఈ నరకకూపంనుండి బయటపడు...."

ఇన్‌స్పెక్టర్‌గారి ఇన్‌ఫ్లూయన్స్ వుపయో గించి పద్మను ఇంటికి తీసుకువచ్చాను. పద్మ ఊహించింది కొంతవరకు నిజమే. వాళ్ళమ్మ నాన్న తమకు కూతురేలేదు పొమ్మన్నారు. చుట్టుప్రక్కలవారికి పద్మ విషయం తెలియ వలసిన అవసరం లేదుకానీ, అనవసర కుతూ హలంతో అడుగుతారు. వారికి నిబ్బరంగా జవాబు చెప్పగలను నేను. కాని పద్మ మాత్రం అలా కాదు. పద్మను ఒక్కక్షణం పనిలేక వదలకూడదు. అందుకే ఇందిరా సేవాసదన్‌లో ఉన్నపాప చంద్రిమనుతెచ్చి పద్మకిచ్చాను. నా పరపతినంతా ఉపయో గించి, 'యెంత కమీషన్ తీసుకొని ఉద్యో గాలిప్పిస్తున్నావని' ఎగతాళి చేసేవారికి చిరు నవ్వుతో సమాధానము చెప్పి, పద్మకు ఉద్యోగం ఇప్పించాను. బి.ఏ. పూర్తిచేయ టానికి నైట్ కాలేజీలో చేర్పించాను.

"నీ పిచ్చిగాని సులోచనా! అక్కడ యెవరూ తటస్థపడరంటావా? మళ్ళీ ఆశ చూపరంటావా?" మావారు జాలిగా నవ్వే వారు. ప్రగతి, స్వేచ్ఛ అని పేరుకోసం ప్రాకులాడడానికి కాక నిర్మాణాత్మకమైన అభి వృద్ధి జరగాలి. ఒక సూత్రం ఘంటా పథంగా చెప్పేటప్పుడు ఆ సమాజం, సాంఘిక ఆర్థిక రాజకీయ పరిస్థితులు ఆలోచించాలి. ఒడ్డునున్నవాడు అగాధంలోపడే వాడినిచూపి అరవటంవల్ల ప్రయోజనములేదు. వారిని కాపాడే ప్రయత్నం చెయ్యాలి. పద్మలాంటి వారిని చూస్తూంటే మనము ప్రగతి పథంలో సాగిపోతున్నామా, పతన మార్గంలోనా? అని ఆశ్చర్యం కలుగుతుంది. పద్మ జీవితం కాలానికే వదిలివేశాను. నా శాయశక్తులా ప్రయత్నించడము వరకే నా బాధ్యత. ఫలి తము కాలమే నిర్ణయించాలి.




అరుణా

ఆంగ్ల భా స్వబోధిని

అరువది రోజులలో ఆం భాషను అభ్యసించండి

తెలుగు తెలిసిన వయోజనులు, స్త్రీ ...టీచరు సహాయము లేకుండానే ఇంటి వద్దనే వుండి ఇంగ్లీషు నేర్చుకోవడానికి, ... "అరుణా ఆంగ్ల భాషా స్వబోధిని" కల్పతరువు వంటిది. మీ స్నేహితులతో ...గ్లీషుతో మాట్లాడుకోవడానికి, ఉత్తర ప్రత్యుత్తరములు జరుపుకోవడానికి, ఇంకె... మీకు కావలసిన విషయాల్ని గురించి ఇందులో బొమ్మలతో సహా చక్కని తేలి...న ఉదాహరణలు వున్నాయి. మీ ఆంగ్ల భాషా విజ్ఞానము నిర్దుష్టంగాను, ధారాళం...ను వుండేందుకు వీలుగా పూర్తి గ్రామరు పొందుపరుచబడివుంది. హైస్కూలు వి...ర్థులకు కూడా ఇది మిక్కిలి ఉపయోగ కరమైనది.

త్రివర్ణ ముఖచిత్రముగల జాకెట్ తో ...క్యాలికో బైండు—దాదాపు 700 పేజీలు

వెల: రూ. 10-00. పోస్టేజి రూ. 2-75 నేడే మీ కాపీకి M. O. చేయండి.

V. P. P. ...తి లేదు!

SREE ARUNA BO K HOUSE (J)

1/48, NARAYANA MU ALI St., MADRAS—1.